www.siddipetpower.com

# సిద్దిపేట పవర్

తెలుగు దినపత్రిక

SIDDIPET POWER TELUGU DAILY

సంపుటి: 01 | సంచిక: 132 | హైదరాబాద్ | గురువారం | 31-07-2025 | పేజీలు: 05 | ఎడిటర్ : తుక్కోజు గణేష్ బాబు

## యూరియా కోసం రైతుల తిప్పలు.. భాజపా నేతలు గొప్పలు



**హైదరాబాద్ జూలై 30(సిద్దిపేట పవర్):** వ్యవసాయ రంగంపై కనీస అవగాహన లేకుండా భాజపా నేతలు మాట్లాడుతున్నారని తెలంగాణ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాష్ట్రానికి 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేంద్రం సరఫరా చేసిందన్న భాజపా రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచందర్‌రావు వ్యాఖ్యలపై మంత్రి స్పందించారు. ఒక రాష్ట్రానికి పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ నిజానిజాలు తెలుసుకోకుండా మాట్లాడుతున్నారని అసహనం వ్యక్తం చేశారు. రామచంద్రరావుకు, భాజపాకి తెలంగాణ రైతాంగం పట్ల ఉన్న నిబద్ధత ను ఏంటో తెలుస్తోందని ఎద్దేవా చేశారు.

రైతుల విషయంలో ఎలాంటి రాజకీయాలకు తావివ్వకూడదని ఎన్నిసార్లు తాను విన్నవించినా.. రామచంద్రరావు వైఖరి మారడం లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌కి సంబంధించి రాష్ట్ర రైతాంగం యూరియా కోసం క్షేత్రస్థాయిలో తిప్పలు పడుతుంటే చేయని గొప్పలు చేసినట్లుగా చెప్పుకొంటున్నారని, అది వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఈ ఖరీఫ్ సీజన్ మొత్తానికి కేవలం 9.80 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా మాత్రమే కేటాయించిందని గుర్తు చేశారు. ఇది తెలియకుండా 12 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా సరఫరా చేసిందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తమ రాజకీయ లబ్ధి కోసం రైతులను తప్పుదోవ పట్టించడం మానుకోవాలని భాజపా నాయకులకు హితవు పలికారు. ఇప్పటికే ఎన్నో సార్లు క్షేత్రస్థాయి పరిస్థితులు, రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, ఇతర లెక్కలతో సహా కేంద్ర రసాయన ఎరువుల శాఖ మంత్రి, రాష్ట్రం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న కేంద్ర మంత్రి, సహాయ మంత్రికి లేఖలు రాశామని.. తాజాగా రామచంద్రరావుకు కూడా లేఖ రాసినట్లు తుమ్మల పేర్కొన్నారు.

### 30 రోజుల్లో.. 30 వేల కోట్లు!..

## ఆదాయమే లక్ష్యంగా కొత్త మద్యం పాలసీ

- లైసెన్స్ గడువు మూడేండ్లకు పెంచేందుకు ప్రభుత్వం ఆమోదం!
- దరఖాస్తు ఫారం ధర 3 లక్షలు, అడ్వాన్స్‌గా ఏడాది లైసెన్స్ ఫీజు
- 10% షిఫ్టింగ్ పన్నుతో దుకాణాన్ని ఎక్కడికైనా మార్చుకోవచ్చు
- ఎక్సైజ్ శాఖపై సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- ఖరారైన నూతన ఎక్సైజ్ పాలసీ.. త్వరలోనే నోటిఫికేషన్ జారీ



2

# ఆదాయం పూజ్యం.. అప్పులు ఘనం

- రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఆగమాగం
- క్యూ1లో తగ్గిన సొంత రాబడులు
- పన్నుల ద్వారా రూ.35,721 కోట్లు
- అప్పులు రూ.20,266 కోట్లు
- కాగ్‌కు సమర్పించిన నివేదికలో కాంగ్రెస్ ప్రభుత్వం వెల్లడి



**హైదరాబాద్ జూలై 30(సిద్దిపేట పవర్):**

కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ ఆగమాగమైంది. ఆదాయాన్ని పెంచుకోవడంలో విఫలమైన రేవంత్‌రెడ్డి ప్రభుత్వం.. అప్పులు తీసుకోవడంలో మాత్రం దూకుడు ప్రదర్శిస్తున్నది. జూన్ నెలకు సంబంధించి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్)కు రాష్ట్ర ప్రభుత్వం సమర్పించిన గణాంకాలే ఇందుకు నిదర్శనం. ఆ గణాంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (202526)లోని తొలి త్రైమాసికం (ఏప్రిల్‌జూన్)లో ప్రభుత్వ ఆదాయం వార్షిక బడ్జెట్ అంచనాలో కేవలం

..మిగతా 2లో

## అస్మదీయుల కోసమే ప్రమోషన్లు జాప్యం!

- ఓ ఉద్యోగికి లబ్ధి చేకూర్చేందుకు ఒత్తిడి తెస్తున్న అధికార పార్టీ నేత
- అందుకు తగ్గట్టుగా ప్రక్రియ
- దేవాదాయ శాఖలో గూడుపుఠాణి
- అర్హులకు అన్యాయం జరుగుతున్న దంటూ ఉద్యోగుల ఆవేదన



**హైదరాబాద్ జూలై 30(సిద్దిపేట పవర్):**

ఉత్తర తెలంగాణలోని అతి పెద్ద శివాలయమది. నిత్యం ఏదో ఒక అంశంతో రాష్ట్రవ్యాప్తంగా చర్చకు దారితీసే ఈ ఆలయంలో ప్రస్తుతం ఉద్యోగుల ప్రమోషన్లు చర్చనీయాంశమయ్యాయి. స్థానిక ప్రజాప్రతినిధి జోక్యంతో తన వారికి ప్రమోషన్ ఇప్పించుకునేందుకు సీనియారిటీ లిస్టులో ఉన్న అర్హులకు అన్యాయం జరిగేలా దేవాదాయ శాఖ అధికారులపై ఒత్తిడి తెస్తున్నారని ఉద్యోగవర్గాలు చర్చించుకుంటున్నాయి. ఈ శివాలయంలో

..మిగతా 2లో

## భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన డొనాల్డ్ ట్రంప్

- ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించిన ట్రంప్
- అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్న ట్రంప్
- మిత్ర దేశమైనప్పటికీ భారత్‌తో వ్యాపారం తక్కువేనని వెల్లడి



2

### బీసీ రిజర్వేషన్ బిల్లుపై భారీ పోరాటానికి

## సిద్ధమవుతున్న కాంగ్రెస్..

- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం
- సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్
- పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌పై చర్చ



2

## ఆవాలు, నువ్వులు.. అక్కడక్కడే!

### తగ్గిపోతున్న ప్రధాన సంప్రదాయ పంటలు

- సోయాబీన్ మినహా పలు నూనె గింజల పంటలు దాదాపు కనుమరుగు
- పాలమూరు, నిజామాబాద్ జిల్లాల్లో సైతం కానరాని వేరుశనగ
- పప్పు దినుసు పంటలదీ అదే దారి.. కంది ఓకే.. పెసర, మినుములు అంతంతే..!

### రాష్ట్రంలో వరి, పత్తిదే హవా



**హైదరాబాద్ జూలై 30(సిద్దిపేట పవర్):**

తెలంగాణలో ప్రధాన సంప్రదాయ పంటల సాగు తగ్గిపోతోంది. సోయాబీన్ మినహా పలు నూనె గింజల పంటల సాగు తగ్గుతుండగా కొన్ని దాదాపు కనుమరుగై పోతున్నాయి. వేరుశనగ, నువ్వులు, ఆముదం, ఆవాలు, సన్‌ఫ్లవర్, కుసుమ, వెర్రి నువ్వులు నామమాత్రంగానే సాగవుతున్నాయి. మరోవైపు పప్పు దినుసులదీ అదే పరిస్థితి కావడం గమనార్హం. రాష్టంలో ప్రతి ఏటా రైతులు కొన్ని పంటలనే సాగు చేస్తుండడం, సంప్రదాయ పంటలు కనుమరుగవుతుండడంపై వ్యవసాయ శాఖ ఆందోళన వ్యక్తం చేస్తోంది. పంటల మార్పిడి జరపాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారైతులు పట్టించుకోవడం లేదు. సులభంగా సాగు చేసే

..మిగతా 2లో

## దమ్ముంటే కన్నెపల్లి పంపుహౌజ్ ప్రారంభించు

ఉత్తమ్ కు జగదీష్ రెడ్డి సవాల్



2

## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16...

- నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం నైసార్
- నైసార్ ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16 ప్రయోగం
- విజయవంతమైందన్న ఇస్రో



2

www.siddipetpower.com

WWW.SIDDIPETPOWER.COM



# 30 రోజుల్లో.. 30 వేల కోట్లు!..

# ఆదాయమే లక్ష్యంగా కొత్త మద్యం పాలసీ

- లైసెన్స్ గడువు మూడేండ్లకు పెంచేందుకు ప్రభుత్వం ఆమోదం!
- దరఖాస్తు ఫారం ధర 3 లక్షలు, అడ్వాన్స్‌గా ఏడాది లైసెన్స్ ఫీజు
- 10% షిఫ్టింగ్ పన్నుతో దుకాణాన్ని ఎక్కడికైనా మార్చుకోవచ్చు
- ఎక్సైజ్ శాఖపై సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం
- ఖరారైన నూతన ఎక్సైజ్ పాలసీ.. త్వరలోనే నోటిఫికేషన్ జారీ

**హైదరాబాద్ జూలై 30(సిద్దిపేట పవర్):**

3ఒక్క ఆగస్టులోనే రూ.30 వేల కోట్లను ఎక్సైజ్ శాఖ ద్వారా రాబట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం స్కెచ్ వేసింది. ఇందుకోసం పాత మద్యం పాలసీని సవరించి నూతన మద్యం పాలసీని రూపొందించింది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎక్సైజ్ శాఖపై మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఈ మేరకు పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్టు తెలిసింది. ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సయ్యద్‌అలీ ముర్తుజారిజ్వీ, కమిషనర్ హరికిరణ్ సమీక్షలో పాల్గొన్నారు. నూతన ఎక్సైజ్ పాలసీపై చర్చించి తుది నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది.

నూతన ఎక్సైజ్ పాలసీలో భాగంగా ఆగస్టు చివరి నాటికి రూ.30 వేల కోట్లు చేతికి అందితే, ఆ నిధుల దన్నుతో స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలనే వ్యూహంతో ప్రభుత్వం ఉన్నట్టు తెలిసింది. మాజీ సర్పంచ్‌లకు వారు చేసిన గ్రామాభివృద్ధి పనుల కింద చెల్లించాల్సిన రూ.1,500 కోట్లు, మహాలక్ష్మి పథకానికి అవసరమైన రూ.2,500 కోట్లతోపాటు రాష్ట్ర అభివృద్ధి కార్యక్రమాలకు సైతం ఇవే నిధులను వినియోగించే యోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉన్నట్టు సమాచారం.

నూతన ఎక్సైజ్ పాలసీ దాదాపు ఖరారైనట్టు తెలిసింది. ప్రస్తుతం అమల్లో ఉన్న ఏ4 దుకాణాల లైసెన్స్ గడువును రెండేండ్ల నుంచి మూడేండ్లకు పెంచినట్టు తెలిసింది. దరఖాస్తు ఫారం ధరను రూ.3 లక్షలుగా నిర్ణయించినట్టు సమాచారం. లక్కీడిప్ ద్వారా లైసెన్సీలను ఖరారుచేయాలని, నూతన లైసెన్సీలు రిటైల్‌షాప్‌లకు ఒక ఏడాది ఎక్సైజ్ ఫీజును అడ్వాన్స్‌గా చెల్లించే విధంగా నూతన పాలసీని రూపొందించినట్టు తెలిసింది. లైసెన్స్ పొందిన దుకాణంలో మద్యం విక్రయాలు తక్కువగా ఉన్నాయని లైసెన్సీ భావిస్తే... రిటైల్‌షాప్ స్లాబ్ ధరలో 10% డబ్బును షిఫ్టింగ్ పన్నుగా చెల్లించి, అదే స్లాబ్ పరిధిలో రాష్ట్రంలోని ఏ ప్రాంతానికైనా దుకాణాన్ని బదిలీ చేసుకునే వెలుసుబాటు కల్పించనున్నారు.

ఆగస్టు రెండోవారంలో టెండర్ నోటిఫికేషన్ విడుదల చేసి, నెల చివరి వరకు టెండర్ల ప్రక్రియ ముగించేవిధంగా మద్యం పాలసీని రూపొందించినట్టు విశ్వసనీయ సమాచారం అందింది. లైసెన్సీలను సెప్టెంబర్ మొదటి వారంలో నిర్ధారించి, రిటైల్ షాపునకు నిర్ధారిత ఎక్సైజ్ ఫీజును ఏడాది కాలానికి సరిపడా అడ్వాన్స్‌గా తీసుకుంటారు. అయితే, లైసెన్స్ మాత్రం డిసెంబర్ ఒకటో తేదీ నుంచి అమల్లోకి వస్తుంది.

**దరఖాస్తుల ద్వారానే ఆరువేల కోట్లు!**

లైసెన్స్‌దారు ఏడాది ఎక్సైజ్ ఫీజును అడ్వాన్స్‌గా చెల్లించడం వల్ల రూ.24 వేల కోట్లు ముందుగానే ప్రభుత్వ ఖజానాలో జమ అవుతాయి. అయితే, ఫీజును బ్యాంకు గ్యారెంటీ ద్వారా తీసుకుంటారా? డీడీ ద్వారా తీసుకుంటారా? అనే విషయంపై ఇంకా స్పష్టత రాలేదు. పాత పాలసీలో 2,620 మద్యం దుకాణాలకుగాను దాదాపు 1.32 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుతం అమల్లో ఉన్న ఎస్సీ, ఎస్టీ, గౌడ రిజర్వేషన్లు కేటాయించిన దుకాణాల దరఖాస్తులకు అర్హతను స్థానిక స్థాయి నుంచి రాష్ట్రేతరానికి విస్తరించినట్టు తెలిసింది.

తహసీల్దార్ జారీచేసిన కుల ధ్రువీకరణ పత్రం ఉంటే చాలు, ఏ రాష్ట్రానికి చెందిన వారైనా టెండర్లలో పాల్గొని రిజర్వేషన్లు వినియోగించుకోవచ్చనే నిబంధనను పాలసీలో పొందుపరిచారు. పొగురు రాష్ట్రాల నుంచి 30 వేల నుంచి 50 వేల వరకు అదనపు దరఖాస్తులు వస్తాయని, అంతా కలిపి 2 లక్షలకుపైగా దరఖాస్తులు వస్తాయని అంచనా వేసినట్టు తెలిసింది. దరఖాస్తుల విక్రయాల ద్వారానే 6వేల కోట్లను రాబట్టేలా పాలసీని సిద్ధంచేసినట్టు సమాచారం.


# నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి జీఎస్ఎల్వీ-ఎఫ్16...

- విజయవంతంగా కక్ష్యలోకి 'నైసార్'
- నాసా, ఇస్రో సంయుక్తంగా రూపొందించిన ఉపగ్రహం నైసార్
- నైసార్ ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ-ఎఫ్16
- ప్రయోగం విజయవంతమైందన్న ఇస్రో

**నేషనల్‌బ్యూరో జూలై 30(సిద్దిపేట పవర్):**

అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా, భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో సంయుక్తంగా రూపొందించిన నైసార్ ఉపగ్రహాన్ని మోసుకుంటూ, భారత వాహన నౌక జీఎస్‌వీఎఫ్16 నింగిలోకి దూసుకెళ్లింది. అత్యంత శక్తిమంతమైన అబ్జర్వేషన్ శాటిలైట్ నైసార్‌ను విజయవంతంగా కక్ష్యలోకి చేర్చింది. ఈ ఉపగ్రహం బరువు 2,393 కిలోలు.

నైసార్ అంటే నాసా ఇస్రో సింథటిక్ అపెర్చర్ రాడార్. ఇందులో ఉండే రెండు భారీ డిష్ ల వంటి నిర్మాణాలు భూమిపైకి మైక్రోవేవ్, రేడియో వేవ్ సంకేతాలు పంపుతాయి. ఆ సంకేతాలు భూమిని తాకి పరావర్తనం చెంది తిరిగి శాటిలైట్ ను చేరతాయి. నైసార్ లోని సాంకేతిక వ్యవస్థలు ఆ సంకేతాలను విశ్లేషించి చిత్రాలుగా రూపొందిస్తాయి. ప్రకృతి విపత్తులను ఇది ముందుగానే అత్యంత కచ్చితత్వంతో అంచనా వేస్తుందని భావిస్తున్నారు. ఇస్రో అత్యంత చవకగా రాకెట్ ప్రయోగాలు చేపట్టడం గమనించిన నాసా... ఈ ఉపగ్రహ ప్రయోగం కోసం ఇస్రోతో జట్టుకట్టింది.



# ఆవాలు, నువ్వులు.. అక్కడక్కడే!

**మొదటిపేజీ తరువాయి**

పంటల వైపే మొగ్గు చూపుతున్నారు.

**నువ్వులు, కుసుమ, ఆవాలు ఏవీ?**

సోయాబీన్ మినహా సంప్రదాయ వేరుశనగ, నువ్వులు, ఆముదం, ఆవాలు, సన్‌ఫ్లవర్ వంటి పంటలన్నీ కలిపినా 2 వేల ఎకరాల్లో కూడా లేక పోవడం రాష్ట్రంలో పంటల సాగు తీరును తేటతెల్లం చేస్తుంది. ఆవాలు, కుసుమ, వెర్రి నువ్వులు మొదలైన నూనె పంటలు ఏకంగా 1.12 లక్షల ఎకరాల్లో సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేస్తే కేవలం 57 ఎకరాల్లో మాత్రమే ఈ పంటలు సాగయ్యాయి.

**అంతంత మాత్రంగానే ఉలవలు, బొబ్బర్లు**

రాష్ట్రంలో ఈ వానాకాలం సీజన్‌లో సుమారు 7.92 లక్షల ఎకరాల్లో పప్పుదినుసు పంటలు సాగవుతాయని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, ఇప్పటివరకు సాగైంది కేవలం 4.86 లక్షల ఎకరాలే. అయితే అందులో కేవలం కంది, పెసర పంటలదే 60 శాతం వాటా. వాటి తరువాత స్థానంలో మినుములు ఉన్నాయి. అయితే ఈ పంటల విస్తీర్ణం తీసుకుంటే కంది పంట ఒక్కటే 4.21 లక్షల ఎకరాల్లో సాగవడం గమనార్హం. సాధారణ సాగు విస్తీర్ణంతో పోలిస్తే దాదాపు 2.23 లక్షల ఎకరాలు లోటు సాగుగా చెప్పుకోవచ్చు. పెసర పంట 86 వేల సాధారణ సాగు విస్తీర్ణానికి గాను కష్టంగా 50 వేల ఎకరాల్లో మాత్రమే సాగైంది. ఇక మినుములు 15 వేల ఎకరాల్లో సాగవ్వగా, ఉలవలు 171 ఎకరాల్లో, బొబ్బర్లు, అనుములు 362 ఎకరాల్లో సాగయ్యాయి.

**తగ్గుతున్న వేరుశనగ వైభవం**

వేరుశనగ పంటకు పదేళ్ల క్రితం వరకు ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా ప్రసిద్ధి. ఈ ప్రాంతంతో పాటు నల్లగొండ, ఖమ్మం, నిజామాబాద్, కరీంనగర్ జిల్లాల్లో కూడా కొన్ని మండలాల్లో వేరుశనగ పంటను సాగు చేసేవారు. కానీ ఇప్పుడు పరిస్థితి పూర్తిగా మారింది. రాష్ట్రంలో ఈసారి ఇప్పటివరకు 1,227 ఎకరాల్లో మాత్రమే వేరుశనగ సాగవడం గమనార్హం. వేరుశనగతో పాటు నూనె గింజల పంటలు రాష్ట్రంలో దాదాపుగా కనుమరుగయ్యాయి. నూనె పంటల కేటగిరీలో సోయాబీన్ ఒక్కటే రాష్ట్రంలో అత్యధికంగా 3.49 లక్షల ఎకరాల్లో సాగవుతోంది.

సోయాబీన్ పూర్తిగా ఉమ్మడి ఆదిలాబాద్, నిజామాబాద్‌లతో పాటు సంగారెడ్డి జిల్లాకు మాత్రమే



పరిమితం కావడం గమనార్హం. ఇతర జిల్లాల్లో దాని ఆనవాళ్లు కూడా లేవు. రాష్ట్రం మొత్తం మీద నూనె గింజల పంటలు 3.51 లక్షల ఎకరాల్లో సాగవుతుంటే, అందులో సోయాబీన్ ఒక్కటే 3.49 లక్షల ఎకరాల విస్తీర్ణంలో ఉంది. ఈ వానాకాలం సీజన్‌లో నూనె పంటల సాధారణ సాగు విస్తీర్ణం 5.69 లక్షల ఎకరాలుగా వ్యవసాయ శాఖ అంచనా వేయగా, అటు ఇటుగా అందులో సగం విస్తీర్ణంలో సోయాబీన్ పంట ఒక్కటే సాగవడం గమనార్హం.

సంప్రదాయ పంటలను మింగేస్తున్న వరి, పత్తి దశాబ్ద కాలం క్రితం వరకు సంప్రదాయ పంటలకు నిలయమైన తెలంగాణ పల్లెలు ఇప్పుడు కేవలం వరి, పత్తి పంటలకే నిలయంగా మారాయని వ్యవసాయ నిపుణులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో వానాకాలం సీజన్‌లో అత్యధికంగా వరి 60 లక్షల ఎకరాలకు పైగా సాగయ్యే పరిస్థితి ఉండగా, ఇప్పటికే 20 లక్షల ఎకరాలు దాటింది. పత్తి ఈ సంవత్సరం 50 లక్షల ఎకరాల వరకు సాగవుతుందని అంచనా వేయగా, ఇప్పటికే 43 లక్షల ఎకరాలు దాటింది.

సాగునీటి సదుపాయం పెరగడంతో మిశ్రమ పంటలు సాగు చేసే ఉమ్మడి మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్ జిల్లాల రైతులు వరి సాగువైపు ఆకర్షితులయ్యారు. సాగునీటి సదుపాయం లేని ఆదిలాబాద్, ఆసిఫాబాద్ జిల్లాల్లో లాభదాయక మనే ఉద్దేశంతో అధిక శాతం పత్తి పంటను సాగు చేస్తున్నారు. అలాగే డిమాండ్ ఎక్కువగా ఉండే సోయాబీన్, కూరగాయలు ఎక్కువగా సాగు చేస్తున్నారు. రాష్ట్రంలో పత్తి, వరితో పాటు మొక్కజొన్న, కంది పంటలు కలిపి ఏకంగా కోటి ఎకరాల్లో సాగవుతుండడంతో ప్రధాన సంప్రదాయ పంటలు తగ్గిపోతున్నాయి.

# ఆదాయం పూజ్యం.. అప్పులు ఘనం

**మొదటిపేజీ తరువాయి**

16 శాతంగా ఉన్నది. ఇదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం మార్కెట్ నుంచి రూ. 20,266 కోట్ల రుణాలు సమీకరించింది. ఇది బడ్జెట్‌లో నిర్దేశించుకున్న వార్షిక రుణ పరిమితి (రూ.54,009.74 కోట్లు)లో ఏకంగా 37.52 శాతానికి సమానం. అంతేకాకుండా గత ఐదేండ్లలో మార్కెట్ నుంచి రాష్ట్ర ప్రభుత్వం సమీకరించిన అత్యధిక రుణం కూడా ఇదే.



**నిరుటి కంటే 11% అధిక అప్పు**

రాష్ట్ర ఆదాయాన్ని పెంచుకోవడంలో విఫలమైన కాంగ్రెస్ సర్కారు.. వ్యయాల సర్దుబాటు కోసం భారీగా రుణాలను తీసుకొంటున్నది. అలా 2024 25 తొలి త్రైమాసికం (క్యూ1)లో రూ.13,171 కోట్లు, ఈ ఏడాది ఏప్రిల్‌జూన్ మధ్య కాలంలో రూ.20,266 కోట్ల అప్పులు తెచ్చింది. ఇది నిరుటి కంటే దాదాపు 11% ఎకువ. ఆదాయం, వ్యయం మధ్య అంతరాన్ని పూడ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం రుణాలపై ఆధారపడుతున్నది.

**రెవెన్యూ రాబడి 16.20 శాతమే**

ఈ ఆర్థిక సంవత్సర తొలి త్రైమాసికంలో రాష్ట్ర ప్రభుత్వానికి మొత్తం రూ.57,500 కోట్ల ఆదాయం వచ్చింది. దీనిలో రూ.35,722 కోట్ల పన్ను రాబడి కలిపి మొత్తం రెవెన్యూ రాబడి రూ.37,222 కోట్లుగా ఉన్నది. ఇది వార్షిక బడ్జెట్ అంచనా (రూ.2.30 లక్షల కోట్ల)లో 16.2% మాత్రమే. నిరుటితో పోలిస్తే ఈసారి పన్ను రాబడి 21% నుంచి 20.38 శాతానికి తగ్గింది.

**రూ.10,583 కోట్ల రెవెన్యూ లోటు**

ఈ ఆర్థిక సంవత్సర తొలి త్రైమాసికంలో రాష్ట్ర రెవెన్యూ లోటు రూ.10,583 కోట్లుగా నమోదైంది. ఇదే సమయంలో ద్రవ్యలోటు రూ.20,266 కోట్లుగా ఉన్నది. ఇది క్యూ1లో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన మొత్తం రుణాలకు సమానం. రాష్ట్ర ఆదాయ వసూళ్లలో నెలవారీగా చెల్లించాల్సిన వడ్డీలు, జీతాలు, పెన్షన్లు, సబ్సిడీలకే ప్రభుత్వం 61% వెచ్చించింది. పెట్టుబడుల వ్యయం కింద అభివృద్ధి పనుల కోసం రూ.4,755.31 కోట్లు (బడ్జెట్ అంచనాలో 13%) మాత్రమే ఖర్చు చేసింది. ఇది నిరుటి కంటే 5% తక్కువ.

# భారత్‌పై 25 శాతం సుంకాలు విధించిన డొనాల్డ్ ట్రంప్

- ఆగస్టు 1 నుంచి అమల్లోకి వస్తాయని వెల్లడించిన ట్రంప్
- అమెరికా వస్తువులపై భారత్ ఎక్కువ సుంకాలు విధిస్తోందన్న ట్రంప్
- మిత్ర దేశమైనప్పటికీ భారత్‌తో వ్యాపారం తక్కువేనని వెల్లడి

**నేషనల్‌బ్యూరో జూలై 30(సిద్దిపేట పవర్):**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై చర్యలు చేపట్టారు. భారత్ నుంచి దిగుమతి అయ్యే వస్తువులపై 25 శాతం సుంకాలు విధిస్తున్నట్లు ప్రకటించారు. ఈ నిర్ణయం ఆగస్టు 1వ తేదీ నుంచి అమల్లోకి వస్తుందని ఆయన వెల్లడించారు. అమెరికా వస్తువులపై భారత్ అధిక సుంకాలు విధిస్తోందని ట్రంప్ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

రష్యా నుంచి భారత్ సైనిక ఉత్పత్తులను, ముఖ్యంగా చమురును ఎక్కువగా దిగుమతి చేసుకుంటోందని ఆయన తెలిపారు. వాటిపై పెనాల్టీ విధించనున్నట్లు వెల్లడించారు. మిత్రదేశమైనప్పటికీ భారత్‌తో తమ వ్యాపారం తక్కువగా ఉందని ట్రంప్ పేర్కొన్నారు.

అమెరికా విధించిన గడువు మేరకు భారత్‌తో వాణిజ్య ఒప్పందం ఇంకా కుదరలేదని ఆయన తెలిపారు. ఈ కారణంగా సుంకాన్ని విధించినట్లు వెల్లడించారు. అయితే, ఆగస్టు 1 వరకు చర్చల్లో ఫలితం తేలకుంటే సుంకాన్ని విధిస్తానని ప్రకటించిన ట్రంప్, గంటల వ్యవధిలోనే తన నిర్ణయాన్ని మార్చుకొని సుంకాన్ని విధిస్తున్నట్లు ప్రకటించడం గమనార్హం. భారత్ రష్యాతో స్నేహ సంబంధాలు కొనసాగించడం, కొన్ని రోజులుగా రష్యా నుంచి ముడి చమురు, ఆయుధాలను కొనుగోలు చేస్తున్న నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

# బీసీ రిజర్వేషన్ బిల్లుపై భారీ పోరాటానికి సిద్ధమవుతున్న కాంగ్రెస్..

- జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో సమావేశం
- సమావేశంలో పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్
- పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌పై చర్చ



**హైదరాబాద్ జూలై 30(సిద్దిపేట పవర్ ):** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ సమావేశమయ్యారు. జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో వారు భేటీ అయ్యారు. తెలంగాణలో పార్టీ నిర్మాణం, పాదయాత్ర, బీసీ రిజర్వేషన్‌లపై ఢిల్లీలో పోరాడేందుకు కార్యాచరణపై చర్చించారు. దాదాపు గంటన్నర పాటు ఈ సమావేశం కొనసాగింది.

ఈ నెల 31 నుంచి వచ్చే నెల 4 వరకు యథావిధిగా కాంగ్రెస్ పాదయాత్ర నిర్వహించాలని నిర్ణయించారు. ఆగస్టు 5, 6, 7 తేదీల్లో 42 శాతం బీసీ రిజర్వేషన్ల బిల్లు ఆమోదం కోసం ఢిల్లీలో చేపట్టాల్సిన కార్యాచరణ వీరి మధ్య చర్చకు వచ్చింది. ఆగస్టు 5న పార్లమెంటు ఉభయసభల్లో ఎంపీల వాయిదా తీర్మానం, చర్చకు పట్టుబట్టాలని నిర్ణయించారు.

మరుసటి రోజు అంటే 6న జంతర్ మంతర్ వద్ద నిర్వహించే ధర్నాలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, పార్టీ నేతలు, బీసీ సంఘాల నేతలు పాల్గొంటారు. 7న రాష్ట్రపతిని కలిసి వినతిపత్రం అందజేస్తారు. ఇందుకోసం ప్రత్యేక రైలులో ప్రతి నియోజకవర్గం నుంచి 50 మంది నేతలు, కార్యకర్తలు ఢిల్లీకి వెళతారు. ఢిల్లీ పర్యటన తర్వాత పాదయాత్ర యథా

# అస్మదీయుల కోసమే ప్రమోషన్లు జాప్యం!


**మొదటిపేజీ తరువాయి**

పనిచేస్తున్న ఒక ఉద్యోగి ప్రస్తుతం స్థానిక ప్రజాప్రతినిధి దగ్గర డిప్యుటేషన్‌పై పీఏగా పనిచేస్తున్నారు. సదరు ఉద్యోగికి ప్రమోషన్ ఇప్పించేందుకు నిబంధనలకు విరుద్ధంగా ఆ ప్రజాప్రతినిధి.. దేవాదాయ శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి రిపోర్ట్ పంపించేలా చేశారు. అయితే, తన పీఏకు మరో ఐదు నెలల వరకు ప్రమోషన్ ఇచ్చే అవకాశం లేకపోవడంతో, ఆ ప్రక్రియను ఏదో రకంగా జాప్యం చేయాలని ఉన్నతాధికారులకు సూచించినట్టు తెలిసింది.

దక్షిణ తెలంగాణలోని ప్రముఖ నరసింహస్వామి ఆలయంలో అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్లుగా ప్రమోషన్ ఇచ్చే క్రమంలో ఆ శివాలయం నుంచి ప్రమోషన్ల లిస్టులో ఉన్నవారి పేర్లపై పదిహేను రోజుల్లోగా అభ్యంతరాలు తెలపాలని ఏప్రిల్ 25న కోరారు. అభ్యంతరాలు తెలిపే ప్రక్రియ ముగిసిన తర్వాత మొత్తం 14 మందితో మే 16న ఫైనల్ సీనియారిటీ లిస్ట్ తయారైంది. ఈ లిస్ట్‌లో సదరు ప్రజాప్రతినిధి పీఏ కూడా ఉన్నారు. గతంలో వీరిలో ఆరుగురిపై విజిలెన్స్ విచారణ చేపట్టగా, శాఖాపరమైన క్రమశిక్షణా చర్యల్లో భాగంగా పనిష్మెంట్ ఇచ్చారు. అందులో ఇద్దరికి ఏడాదిపాటు ఇంక్రిమెంట్లు ఉండవని ప్రొసీడింగ్స్ ఇచ్చారు. ప్రస్తుతం ఈ ఆరుగురు డిసిప్లనరీ యాక్షన్ పీరియడ్‌లో ఉండగా, మిగతావారిలో వారివారి అర్హతలను బట్టి సీనియారిటీ లిస్ట్ ప్రకారం ప్రమోషన్లకు సంబంధించిన పేర్లను పంపాలి. కానీ అలా కాకుండా 'ప్రొసీడింగ్స్ టు ప్రొసీడింగ్స్' ప్రకారం ప్రమోషన్లు ఇవ్వాలా? లేక 'ఇంక్రిమెంట్ టు ఇంక్రిమెంట్'ను పరిగణనలోకి తీసుకోవాలా? అనే సందేహాన్ని వ్యక్తం చేస్తూ దేవాదాయ శాఖ కమిషనర్‌కు ఆలయ ఈవో గత నెల 3న లేఖ రాశారు. అందులో పేర్కొన్న ఇద్దరి పేర్లలో ఆ ప్రజాప్రతినిధి పీఏ పేరు కూడా ఉన్నది. ఆ ప్రజాప్రతినిధి ఒత్తిడి మేరకు ప్రమోషన్ల ప్రక్రియను జాప్యం చేసేందుకే ఈవో ఈ లేఖ రాశారనే చర్చ ఉద్యోగవర్గాల్లో జరుగుతున్నది.

**కాలయాపన కోసమే లెటర్లు!**

ఎక్కడైనా ఇంక్రిమెంట్ తీసుకుంటేనే ఆ ఉద్యోగి తదుపరి ప్రమోషన్‌కు అర్హులవుతారని, విజిలెన్స్ ఎంక్వైరీ తర్వాత సదరు అధికారులపై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటున్నట్టు ఇచ్చిన ప్రొసీడింగ్స్ ఆ విచారణ తేదీని బట్టి ఉంటుందని దేవాదాయశాఖ ఉద్యోగులు చెప్తున్నారు. ప్రమోషన్ల విషయంలో ప్రొసీడింగ్స్‌ను అసలు పరిగణనలోకి తీసుకోవద్దని, నిబంధనల ప్రకారం ఇంక్రిమెంట్ తీసుకుంటేనే అందుకు అర్హులవుతారని దేవాదాయశాఖలో పరిపాలనా వ్యవహారాలు చూస్తున్న ఒక సీనియర్ అధికారి చెప్పారు. సీనియారిటీ లిస్ట్ రాగానే ప్రమోషన్ ఇవ్వాల్సిన చోట అధికారపార్టీ నేతల ఒత్తిళ్లతో అర్హులకు అన్యాయం చేస్తున్నారని, అయితే ఇలా చేయడం కరెక్ట్ కాదని, కేవలం ఏదో ఒక అనుమానంతో లెటర్లు రాస్తూ ప్రమోషన్లు ఇవ్వకుండా పూర్తిగా కాలయాపన చేయడమే లక్ష్యంగా ఈ వ్యవహారం సాగుతున్నదని ఆ సీనియర్ అధికారి చెప్పారు. ప్రస్తుతం ప్రమోషన్ల కోసం పంపిన లెటర్, సీనియారిటీ లిస్ట్ దేవాదాయ శాఖ కమిషనర్ వద్ద ఉండగా, దానిపై ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా తన సొంత మనిషి కోసం శాఖా మంత్రితో ఆ అధికార పార్టీ నేత తీవ్ర ఒత్తిడి చేయించినట్టు ఉద్యోగులు చర్చించుకుంటున్నారు.



# దమ్ముంటే కన్నెపల్లి పంపుహౌజ్ ప్రారంభించు

**ఉత్తమ్ కు జగదీష్ రెడ్డి సవాల్**

**హైదరాబాద్ జూలై 30(సిద్దిపేట పవర్):**

బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి మరో సవాల్ విసిరారు. నాగార్జున సాగర్ నుంచి ఏపీకి నీటి విడుదల చేయడం కాదని , దమ్ముంటే కన్నెపల్లి పంప్ పంపు హౌజ్ ను ప్రారంభించాలని ఛాలెంజ్ చేశారు. హెలికాప్టర్ లో ఆగమేఘాల మీద వెళ్ళి నాగార్జునసాగర్ నుండి పులిచింతలకు అక్కడ నుండి ప్రకాశం బ్యారేజ్ కు అక్కడ నుండి సముద్రానికి నీళ్లను పంపడానికి పడ్డ తాపత్రయం ఇక్కడ కన్నెపల్లి పంపుహౌజ్ ప్రారంభించడానికి ఎందుకు లేదని ప్రశ్నించారు. మీడియా సమావేశంలో మాట్లాడిన జగదీశ్ రెడ్డి.. 'కాళేశ్వరం మోటార్లు ఆన్ చెయ్యకుండా తుంగతుర్తి, సూర్యాపేట, కోదాడ రైతులను నాశనం చేస్తున్నారు. కన్నెపల్లి ప్రారంబిస్తే 50 లక్షల ఎకరాలకు నీళ్ళు అందించొచ్చు.

కాళేశ్వరం కూలిందని లక్షకోట్లు పోయినయ్ అని దొంగ ప్రచారాలు చేస్తున్నరు, నన్ను రాజీనామా చెయ్యి అని మాట్లాడుతున్నారు. జిల్లాలోని 12 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేసి ఎలక్షన్ కి పోదాం, మీకు దమ్ముందా?' అని ప్రశ్నించారు. 'చంద్రబాబు కడుతున్న బనకచర్లకు అనుమతి వచ్చేలా తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అవకాశం ఇస్తుండు. రేవంత్ ను ముఖ్యమంత్రి చేసిందే మోదీ. రాహుల్ గాంధీకి సోయి లేదు, కేవలం తెలంగాణ నుండి వచ్చే డబ్బుల మూటల కోసమే రాహుల్ ఆరాటం. 11 సంవత్సరాల మోదీ పాలనలో తెలంగాణకు చేసిందేమి లేదు' అని ఆగ్రహం వ్యక్తం చేసారు.

'రేవంత్ రెడ్డి సహా ఇప్పుడు మంత్రులుగా ఉన్న చాలా మంది బీఆర్ఎస్ హయాంలో మా ఫోన్లు ట్యాప్ అయినాయి అని ప్రచారం చేసుకున్నారు, మరి ఇప్పుడు ఆ కాంగ్రెస్ మంత్రులను సిట్ ఎందుకు పిలవట్లేదు. అయినా ఈ వాళ్ళ ఫోన్ లను మేము ఎందుకు టాప్ చేస్తాం' అని అన్నారు. తెలంగాణ కొరకు ప్రాణాలు అడ్డం పెట్టి తెలంగాణ తెచ్చిన కేసీఆర్ ని తిడితే ఊరుకోం. మీ ఉడత ఊపులకు భయపడే వాళ్ళం కాదు. మా ప్రభుత్వం వచ్చాక సర్కస్ ఆడిపిస్తం జాగ్రత్త బిడ్డా.' అని జగదీశ్ రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేసారు.





# మంత్రి వివేక్ రాకతో సిద్దిపేటలో హరీష్ రావ్ దుకాణం బంద్

- సిద్దిపేట లో హరీష్ రావ్ అబద్దలకు కాలం చెల్లింది
- మంత్రి వివేక్ పై అసత్య ఆరోపణలు చేస్తే చూస్తూ ఊరుకోం ఖబర్దార్ హరీష్ రావ్
- చిన్నకోడూరు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్

గత అసెంబ్లీ ఎన్నికల్లో సిద్దిపేట నియోజక వర్గం లో తనకు ఎదురులేదన్న హరీష్ రావ్ కు కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి దెబ్బకు చావు తప్పి కండ్లు లోట్టబోయినట్టు అయింది అని చిన్నకోడూరు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో అయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలనలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు ప్రజల్లో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న ఆధారణన మరియు గనులు & కార్మిఖ శాఖ మరియు ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వర్యులు వివేక్ వెంకట స్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గ ప్రజలకు మేలు జరుగుతుంటే రాబోయే రోజుల్లో తనకు ఎక్కడ ఇబ్బంది అవుతుందో అని గమనించిన హరీష్ రావ్ మరోసారి తన అబద్దాలతో సిద్దిపేట పర్యటన రేషన్ కార్డుల పంపిణి లో వున్నా మంత్రి వివేక్ గారిని ఉద్దేశించి మల్లన్న సాగర్ దండుగ అన్నాడని అతనికి దిమాక్ పని చేస్తాలేదని బలుపు మాటలు మాట్లాడిన హరీష్ రావ్ మాటలను తీవ్రంగా ఖండించారు 30 ఏండ్లుగా సిద్దిపేటను పాలిస్తున్న మామ అల్లుండ్లు తమకు కమిషన్ వచ్చే పనులకు మాత్రమే పెద్దపిటా వేసారు తప్ప నియోజకవర్గ ప్రజలకు వొరగబెట్టింది ఏమి లేదన్నారు అంతేకాకుండా నియోజకవర్గం లో రెండు ప్రాజెక్టుల నిర్మాణం కోసం రైతులకు సరైన నష్టపరిహారం ఇవ్వకుండా బలవంతంగా ఒక నాయ నిజాంలాగా పోలీస్ పహారాల మధ్య రైతుల భూములు గుంజుకొని ప్రాజెక్టులు నిర్మించి ఈ రెండు ప్రాజెక్టు లా ద్వారా నియోజకవర్గం లో వున్నా అన్ని చెరువులకు, కుంటాలకు కాలువలు తవ్వి చెరువులు నింపకుండా రైతులను ముంచింది



మీరు కాదా అని ప్రశ్నించరు ఇంకోసారి జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి గారిపై అవకులు చావకులు పిలిస్తే చూస్తూ ఊరుకోమని మా కార్యకర్తలు, నాయకులతో హరీష్ రావ్ ఇల్లు ముట్టడిస్తామని, నియోజకవర్గం లో ఎక్కడ తిరుగనివ్వమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, ఎస్సీ సెల్ మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్ , వివిధ గ్రామాల అధ్యక్షులు గొట్టిపర్తి చందు,మంద శ్రీకాంత్, మెట్ల అజయ్,బెజ్జంకి అనిల్, వేణుగోపాల్, మల్లేష్, సంపత్, ఏగుర్ల మల్లేష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## గాగిల్లాపూర్ చెరువులో గుర్తుతెలియని శవం

**మద్దూరు, జూలై 30 (సిద్దిపేట పవర్)**

సిద్దిపేట జిల్లా మద్దూరు మండలం గాగిల్లాపూర్ గ్రామంలోని చెరువులో గుర్తు తెలియని బయట పడడంతో స్థానికులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. స్థానికుల తెలిపిన వివరాల ప్రకారం గాజులకు గ్రామానికి కూత వేట దూరంలో వ్యవసాయ పనుల నిమిత్తం వెళ్లే ప్రజలు చెరువుమత్తడి వైపు గుర్తు తెలియని శవం కనబడడంతో గ్రామస్తులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు.ఎవరో వ్యక్తులు చంపేసిన తరువాతే కాళ్లు, చేతులు తాడుతో కట్టివేసి,చెరువులో పడేసిన తరువాత శవం బయటకు రాకుండా బరువైన సామానుతో కట్టి చెరువులో పడేసినట్టు తెలుస్తుంది. స్థానికులు ఇచ్చిన సమాచారం మేరకు మద్దూరు పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని చనిపోయిన వ్యక్తి శవాన్ని బయటకు తీసి వివరాలు సేకరిస్తున్నారు.





## పది ఏండ్ల బిఆర్ఎస్ ఒక రేషన్ కార్డు ఇవ్వలేదు..

**ఇరుకోడు గ్రామంలో సీఎం, మంత్రుల ఫోటోలకు మహిళల పాలాభిషేకం.**

**సిద్దిపేట పవర్:**

పది ఏండ్ల పాలనలో గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం లో 20 నెలల్లోనే కొత్త రేషన్ కార్డులను అందజేసామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుస్సాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ కేదారి సదాశివరెడ్డి అన్నారు. జిల్లా ఇన్చార్జి మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో రేషన్ కార్డుల ప్రొసీడింగ్ లను అందజేసిన సందర్భంగా బుధవారం సిద్దిపేట రూరల్ మండలం ఇరుకోడు గ్రామంలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు గడ్డం వివేక్ వెంకటస్వామి, ఉత్తంకుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ల ఫ్లెక్సీ కి ఆయన ఆధ్వర్యంలో గ్రామ మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం 19 నెలల పాలనలో ఎన్నో అభివృద్ధి పథకాలకు శ్రీకారం చుట్టిందని, అందులో భాగంగా రేషన్ కార్డుల ను అందజేయడం జరిగిందన్నారు. రూరల్ మండలంలో 972 మందికి నూతన రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగిందని, వారందరికీ సన్నబియ్యంతోపాటు, ఉచిత కరెంట్, 500 గ్యాస్ పథకాలను వర్తింప చేస్తామన్నారు. గతంలో అసెంబ్లీ సాక్షిగా కేటీఆర్ కెసిఆర్ మనవడు ఏ బియ్యం తింటాడో ప్రజలందరూ అదే బియ్యం తింటారని చెప్పి, మోసం చేశారని కానీ తాము అందరికీ సన్నబియ్యం అందజేశామని అన్నారు. మహిళలు అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం అనేక పథకాలు తీసుకువచ్చిందని ఎలక్ట్రికల్ వెహికల్స్ తో పాటు, సంగారెడ్డిలో పెట్రోల్ బంకును సైతం మహిళలు నడుపుతున్నారన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కేంద్రం అడ్డుకుంటుందని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బుస్సాపూర్ మాజీ సర్పంచ్ కేదారి సదాశివరెడ్డి,మండల అధ్యక్షుడు గుర్రం అంజిరెడ్డి, మండల నాయకులు కొదరి మల్లారెడ్డి, సురేష్, శ్రీనివాస్ రెడ్డి, అంజి రెడ్డి, రాజమొహమద్, దుర్గయ్య, రాజిరెడ్డి, మహిళా మండల అధ్యక్షురాలు మారెడ్డి లత, కిష్టారెడ్డి, మల్లారెడ్డి, బాలకిషన్, మల్లయ్య, రాజు, ఎల్లయ్య,యాదగిరి, బుచ్చయ్య, సుందరయ్య, కొండలరెడ్డి, బాపురెడ్డి, గుమ్మడి శ్రీనివాస్, మల్లారెడ్డి, విష్ణు, భూచక్రధర్ రెడ్డి, మల్లయ్య, మాట్లా బాబు, వీర మల్లారెడ్డి, కృష్ణ, మాట్ల శ్రీకాంత్, రాజశేఖర్, మారెడ్డి బాజీ రెడ్డి , బాబయ్య , కొమురయ్య. మహిళలు మల్లవ్వ, అంజవ్వ, మల్లవ్వ, రేవతి, రజిత, భాగ్యమ్మ, అనిత, మాట్ల మల్లవ్వ, వరలక్మి, కమల,తదితరులు పాల్గొన్నారు..

## ఆగస్టు 5న జరిగే బీఎస్పీ ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశాన్ని జయప్రదం చేయండి

**బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేట్ అడ్వకేట్ నిసాని రామచంద్రం**

**సిద్దిపేట, పవర్:**

ఆగస్టు 5న బీఎస్పీ ఉమ్మడి మెదక్ జిల్లా సమావేశం జరుగుతుందని బీఎస్పీ సెంట్రల్ స్టేట్ కోఆర్డినేట్ అడ్వకేట్ నిసాని రామచంద్రం తెలిపారు. సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన ఉమ్మడి మెదక్ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్యఅతిథిగా బిఎస్పి సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ నిసాని రామచంద్రం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆగస్టు 5వ తారీకున ఉమ్మడి మెదక్ జిల్లా బీఎస్పీ ముఖ్య కార్యకర్తల సమావేశం ను విజయవంతం చేయాలని కోరారు. సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అతార్ సింగ్ రావు , రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ హాజరవుతారని ఈ సమావేశానికి భారీ ఎత్తున కార్యకర్తలు అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. పూలే అంబేద్కర్ గార్ల సిద్ధాంతాన్ని ముందుకు తీసుకుపోతూ తెలంగాణలో గ్రామ గ్రామాన పార్టీ బలోపేతం కోసం ఈ సమావేశం ను ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. సెంట్రల్ స్టేట్ కోఆర్డినేటర్ మాజీ ఎమ్మెల్సీ అతర్ సింగ్ రావు సిద్దిపేట జిల్లా కు మొదటిసారిగా విచ్చేస్తున్నందున ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సందర్భంగా వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎనగందుల వెంకన్న, సిద్దిపేట జిల్లా ఇన్చార్జి గజ్జల తిరుపతి సిద్దిపేట జిల్లా అధ్యక్షులు కటికల ఓం ప్రకాష్ మెదక్ జిల్లా అధ్యక్షుడు స్వామి దాస్ ఉపాధ్యక్షుడు ఈర్ల మల్లేశం ముదిరాజ్ సిద్దిపేట అసెంబ్లీ అధ్యక్షుడు పుల్లూరు ఉమేష్ నర్సాపూర్ అసెంబ్లీ అధ్యక్షుడు జనార్దన్ గౌడ్ ఇన్చార్జి పంగబాబు హుస్నాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు వేల్పుల రాజు ఇంచార్జ్ బాబు గజ్వేల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఎల్లం సిద్దిపేట అసెంబ్లీ ఉపాధ్యక్షుడు కొండపలకల సంపత్ సిద్దిపేట అసెంబ్లీ కార్యదర్శి నాగరాజు పాల్గొన్నారు.




## అవగాహన లేకుండా అవాస్తవాలు మాట్లాడటం సిగ్గుచేటు

**నంగునూరు జులై 30 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలం కేంద్రం లో బీ ఆర్ స్ కార్యకర్తలు ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి మంగళవారం రేషన్ కార్డుల పంపిణీ సమావేశం లో మంత్రి మాట్లాడిన మాటలు అబద్ధపు మాటలు అని అవగాహన లేకుండా మాట్లాడాడు అని గత బీఆర్ఎస్ పాలనలో 6 లక్షల 47 వేల 479 రేషన్ కార్డులను మంజూరు చేసి ప్రజలకు అందజేయడం జరిగిందని మాజీ ఎంపీపీ జాప శ్రీకాంత్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు లింగం గౌడ్, సొసైటీ ఛైర్మన్ కోల రమేష్‌గౌడ్, మాజీ ఏఎంసీ చైర్మన్ సోమిరెడ్డి, సారయ్య, లు తెలిపారు. నిన్నటి రోజున ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి వివేక్ వెంకటస్వామి అర్థ రహితమైన నాలెడ్జ్ తో మాట్లాడడం సిగ్గు చేటని విమర్శించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టారని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అనగోని లింగం గౌడ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. నిన్నటి రోజున ఉమ్మడి మెదక్ జిల్లా ఇంచార్జ్ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడిన మాటలు పూర్తిగా అవాస్తవమని మండిపడ్డారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డు లబ్ధిదారులకు 4 కిలోలు మాత్రమే బీఆర్ఎస్ ప్రభుత్వం వచ్చాకా దాన్ని ఆరు కిలోలు చేసి సీలింగ్ సైతం ఎత్తివేసామని గుర్తు చేశారు. మల్లన్న సాగర్ వృధా అని నిన్న ఇంచార్జ్ మంత్రి మాట్లాడడం జరిగిందని, గత రెండు నెలల క్రితం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ కు మల్లన్నసాగర్ ద్వారా తాగునీరు తీసుకెళ్తామని చెప్పారని మరి మల్లన్న సాగర్ లేనిది హైదరాబాదుకు తాగు మీరు ఎక్కడి నుంచి వస్తాయో సమాధానం చెప్పాలన్నారు. గంధ మల్ల రిజర్వాయర్ కు కూడా నీళ్లు తీసుకెళ్తా అని చెప్పారని మరి మల్లన్నసాగర్ లేనిదే గంధ మల్ల రిజర్వాయర్ కు నీళ్లు ఎక్కడి నుంచి వస్తాయో కనీస లోక పరిజ్ఞానం లేదా అని ప్రశ్నించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పై కనీస అవగాహన లేకుండా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఇలాంటి అబద్ధాలు మాట్లాడితే రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ కు ప్రజలు తగిన బుద్ధి చెబుతారన్నారు. మీరు చెప్పినట్టుగానే ఇందిరమ్మ రాజ్యం తెచ్చారని, గతంలో రైతులు అనుభవించిన పాత రోజులు మళ్లీ తెచ్చారన్నారు. కెసిఆర్ తెచ్చిన రైతు బంధు పథకం దేశంలోని 24 రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, స్వయంగా ప్రధానమంత్రి మోడీ రైతుబంధును ఆదర్శంగా తీసుకొని కిసాన్ సమ్మాన్ నిధి తెచ్చారన్నారని చెప్పారు.



## కాస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో స్పాట్ అడ్మిషన్స్

**నంగునూరు జూలై 30 (సిద్దిపేట పవర్)**

కాస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం,ధూల్ మిట్ట కొమురవెల్లి కమాన్ పాఠశాల యందు 6 వ తరగతి ప్రవేశాల కోసం స్పాట్ అడ్మిషన్స్ ఆగస్టు 1 వ తేది శుక్రవారం రోజున కలవు కావున అడ్మిషన్స్ సంబంధించిన ఆధార్ కార్డు జిరాక్స్ విద్యార్థి తల్లి దండ్రుల పాస్పోర్ట్ సైజు ఫొటోస్ తీసుకొని రాగలరు పూర్తి వివరాలకు ధూల్ మిట్ట ప్రత్యేకాధికారి శివ రంజని ఫోన్ నంబర్ :7396843646 సంప్రదించగలరు.







## మాల మహానాడు దుబ్బాక మండల అధ్యక్షుడిగా పాకనాటి సునీల్ కుమార్ ఎన్నిక

**దుబ్బాక, సిద్దిపేట పవర్ న్యూస్ 30 జులై:** సిద్దిపేట పట్టణ కేంద్రంలో మాల మహానాడు సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు జంజిరపు ఎల్లేష్ ( దళిత రత్న అవార్డు గ్రహిత ) సమక్షంలో మాలమహానాడు దుబ్బాక మండల అధ్యక్షుడిగా పాకనాటి సునీల్ కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వారికీ నియామక పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నా పై విశ్వసంతో నాకు ఈ బాధ్యత ఇచ్చినందుకు మాలమహానాడు జాతీయ అధ్యక్షుడు జి చెన్నయ్య కు రాష్ట్ర కమిటీకి జిల్లా అధ్యక్షుడు కి, మరియు కార్యవర్గానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నమన్నారు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్,పివి రావుల ఆశయాలకు అనుగుణంగా పని చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో మాలమహానాడు సిద్దిపేట జిల్లా నాయకులు బొమ్మల విజయ్, గోడిసేలా దేవదాస్,పాకనాటి రాజు,తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా, నానో డి.ఏ.పి వాడకం పై రైతులకు అవగాహన

**వ్యవసాయ అధికారి యూ. వసంత రావు**

**సిద్దిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** జగదేవపూర్ రైతులు పంటలకు ఎక్కువ మొత్తం లో యూరియా నీ వాడవద్దని జగదేవపూర్ మండల వ్యవసాయ అధికారి యు . వసంత రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని చాట్లపల్లి గ్రామంలో రైతులకు నానో యూరియా నానో డి ఏ పి పంటలకు ఏ విధంగా వాడాలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 500 ఎం యల్ నానో యూరియా 45 కేజీల యూరియా బస్తా తో సమానమని రైతులందరూ నానో యూనియన్ వాడి ఖర్చును తగ్గించుకోవాలన్నారు. నానో యూరియా నీ ఇసుక లో కలిపి చల్లారాదని, కేవలం పిచికారి చేయాలనీ అన్నారు. డి ఏ పి బస్తాలను ఒకేసారి వాడుకోవాలని, దాని ప్లేస్ లో నానో డిఏపీని వాడి ఖర్చులు తగ్గించుకోవాలన్నారు. యూరియాను విపరీతంగా వాడినట్లయితే పంటలు త్వరగా రోగాల బారిన పడతాయని అన్నారు. పంటలకు నానో యురియా వాడడం వల్ల మొక్కకు అవసరం ఉన్నప్పుడు మాత్రమే నత్రజని అందించి పంట ఆరోగ్యంగా ఉండేందుకు దోహదపడుతుందని సూచించారు. పారా విల్ట్ తో రైతులు జాగ్రత్తగా ఉండాలి చాట్లపల్లి లో రైతు కొండయ్య ప్రత్తి పంట ను పరిశీలించి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం అధిక వర్షాల నేపథ్యంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. అధిక వర్షాల వల్ల పత్తి పంటలో పారావిల్ట్ వస్తుందని దానికి నివారణగా రైతులు వెంబడే నీరు నిలవకుండా పొలం చెట్లు కాలువలు చేసి నీటిని తీసేయాలని అదేవిధంగా మొక్కల వేలు తడిచేటట్లు సి ఓ సి ద్రావణాన్ని పోయాలని సూచించారు. నీరు పంట నుండి వెళ్లేటట్లు గొర్రెను తోలాలని రైతులకు వివరించారు.తదనంతరం వట్టిపల్లి గ్రామంలో ఫర్టిలైజర్ షాపును తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు కొనుగోలు చేసిన సరుకు కు విధిగా బిల్లును ఇవ్వాలని ఈపాస్ మిషన్ ద్వారానే ఫర్టిలైజర్ విక్రయించాలని అన్నారు ఎం.ఆర్.పి దరలకంటే ఎక్కువగా అమితే కఠిన చర్యలు ఉంటాయని అన్నారు. యూరియా రైతులకు మండలంలో 150 మెట్రిక్ టన్నులు అందుబాటులో ఉందని ఎవరు కూడా యూరియా దొరకట్లేదని ఆందోళన చెందవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఏ ఈ ఓ. కృష్ణ మూర్తి, రైతులు నర్సింలు, దేవేందర్, సాయిలు, కనకయ్య, సత్తయ్య, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



# సిద్ధిపేట పవర్ రిపోర్టర్ వాళ్ళ కూతురు హారిక జన్మదిన శుభాకాంక్షలు

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 30 ప్రతినిధి**



సిద్ధిపేట జిల్లా దుబ్బాక మండలం గంభీర్పూర్ సిద్ధిపేట పవర్ న్యూస్ ప్రతినిధి వాళ్ల కూతురు ఆస నిహారిక జన్మదిన శుభాకాంక్షలు ఘనంగా జరుపుకున్నారు. నిహారిక కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బందు మిత్రులు కుటుంబ సభ్యులు తల్లిదండ్రులు ఆశ రాజు. సోనీ. అక్క ఆస శివాని. ఆస వర్షిత్ .నానమ్మ లు ఎల్లవ్వ. రాజవ్వ. తాత భూమయ్య. ఈ కార్యక్రమంలో జక్కుల లాస్య. మ్యాదరి మౌనిక జన్మదిన వేడుకల్లోతదితరులు పాల్గొన్నారు



# బాల కార్మికునికి పని నుంచి విముక్తి.

**దుబ్బాక సిద్దిపేట పవర్ న్యూస్ జూలై 30 ప్రతినిధి**

బాల కార్మికునికి పని నుంచి విముక్తి కల్పించిన ఘటన దుబ్బాక పట్టణంలో బుధవారం చోటుచేసుకుంది. దుబ్బాక ఎస్సై కీర్తి రాజు తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని బాంబే కమ్యూనికేషన్ మీసేవ కేంద్రం సమీపంలో పెంటం యాదగిరి అనే వ్యక్తి నరసింహ మెకానిక్ వర్క్స్ పేరుతో ఒక దుకాణాన్ని నిర్వహిస్తున్నాడు. దానిలో 17 సంవత్సరాల బాలుడు పనిచేస్తున్నాడు. దీంతో బాల కార్మికుడు పనిచేస్తున్నాడనే సమాచారం అందుకున్న సిద్ధిపేట జిల్లా అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ మహమ్మద్ వికార్ బాబా ఆధ్వర్యంలో కార్మిక శాఖ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ 11లో భాగంగా కార్మిక శాఖ అధికారులు, స్థానిక పోలీసుల సహకారంతో మెకానిక్ షాప్ పై దాడి చేసి, దానిలో పనిచేస్తున్న 17 సంవత్సరాల బాల కార్మికునికి విముక్తి కల్పించారు. కార్మిక శాఖ అధికారి వికార్ బాబా ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాల కార్మిక సంరక్షణ చట్టం ప్రకారం మెకానిక్ షాప్ యజమాని యాదగిరిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.



# సెక్టర్ సమావేశంలో సిడిపిఓ హేమ భార్గవి

**కౌడిపల్లి సిద్దిపేట పవర్ ప్రతినిధి:-**

అంగన్వాడి టీచర్లు సమయపాలన పాటించాలని కేంద్రాలను పరిశుభ్రంగా ఉంచాలని కేంద్రాలకు వచ్చే చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేయాలని నర్సాపూర్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమ భార్గవి సూచించారు. బుధవారం మండల పరిధిలోని పాంపల్లి అంగన్వాడి కేంద్రంలో సెక్టార్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ హేమ భార్గవి హాజరై రికార్డులను పరిశీలించారు. అలాగే ఆన్లైన్ ,ఆఫ్లైన్ పరిశీలించి చిన్నారుల వయసుకు తగ్గ ఎత్తు బరువులను పరిశీలించారు. అలాగే కిచెన్ గార్డెన్ సందర్శించారు. ఈ సందర్భంగా హేమ భార్గవి మాట్లాడుతూ అంగన్వాడీ టీచర్లు సమయపాలన పాటించాలన్నారు. రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేసుకోవాలన్నారు. చిన్నారులకు ఆటపాటలతో విద్యాబోధన చేయాలన్నారు. కేంద్రం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. గర్భిణీలకు బాలింతలకు పౌష్టికాహారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైలాపూర్ సెక్టర్ సూపర్వైజర్ లక్ష్మి, ఆయా గ్రామాల అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు

# డీలర్లు తప్పనిసరిగా స్టాక్ రిజిస్టర్ మెయింటైన్ చేయాలి

**మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్**

**కౌడిపల్లి సిద్దిపేట పవర్ ప్రతినిధి:-**

డీలరు ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని లేకుంటే చర్యలు తప్పవని మండల వ్యవసాయ అధికారిని స్వప్న జాదవ్ ఎరువుల డీలర్లను హెచ్చరించారు బుధవారం మండల కేంద్రమైన కౌడిపల్లిలోని పలు ఎరువుల దుకాణాలను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా స్వప్న మాట్లాడుతూ.. డీలర్లు తప్పనిసరిగా ఎరువులను పిఓఎస్ మిషన్ ల ద్వారా మాత్రమే అమ్మకాలు జరపాలని, తప్పనిసరిగ రైతు ఆధార్ కార్డు వివరాలను వెలిముద్రలు తీసుకోని మాత్రమే విక్రయించాలని చెప్పారు. డీలర్లు ఎప్పటికప్పుడు వివరాలు సరిచేసుకోవాలని ఏరువుల లభ్యతను బోర్డుపైన ప్రదర్శించాలని ఎమ్మార్పీ రేట్ ను మించి ఎరువులు ఏమితే ఎరువుల నియంత్రణ చట్టం 1985 అతిక్రమించినట్లయితే చట్టపరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. అందులో భాగంగా శ్రీ భాగ్యలక్ష్మి టాడర్స్ కి 21రోజులు ఎరువుల అమ్మకాలు స్టాప్ సేల్ ఆర్డర్ ఇవడం జరిగింది అన్నారు రైతులు తప్పనిసరిగా నియమిత సిఫార్సు మేరకే ఎరువులను వాడాలని మోతాదుకు మించి ఎరువులను వాడడం వల్ల చీడ ,పీడలు ఎక్కువగా సోకే అవకాశం ఉంది. ముఖ్యం గా యూరియా వాడకాన్ని తగ్గించాల్సింది గా రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీలర్లు, తదితరులు పాల్గొన్నారు




# మలబార్ గోల్డ్ & డైమండ్స్ పరిమిత-కాల ఆఫర్‌లతో 'వరమహాలక్ష్మీ వ్రతాన్ని' జరుపుకుంటుంది.

**సిద్దిపేట పవర్, జూలై 28:**

"వరమహాలక్ష్మి వ్రతం" పవిత్ర సందర్భం సమీపిస్తున్న తరుణంలో, బాధ్యతాయుతమైన ఆభరణాల వ్యాపారి మరియు ప్రపంచంలోని అత్యంత విశ్వసనీయ ఆభరణాల బ్రాండ్లలో ఒకటైన మలబార్ గోల్డ్ & డైమండ్స్, వినియోగదారులను దయ, భక్తి మరియు శాశ్వత సౌందర్యంతో జరుపుకోవడానికి ఆహ్వానిస్తోంది.

ఈ పవిత్రమైన పండుగను గుర్తుచేసుకోవడానికి, బ్రాండ్ 100% నిజమైన ఆఫర్‌లను అందిస్తుంది, వేడుకలకు మెరుపును జోడించడానికి మరియు ప్రతి ఆచారానికి ప్రాముఖ్యతను జోడించడానికి ఆలోచనాత్మకంగా రూపొందించబడింది. పండుగలో భాగంగా, వినియోగదారులు అన్ని బంగారం, అన్‌కట్ మరియు రత్నాల ఆభరణాలపై మేకింగ్ ఛార్జీపై 30% ఫ్లాట్ తగ్గింపును పొందవచ్చు. అదనంగా, బ్రాండ్ వజ్రాల విలువపై 30% వరకు తగ్గింపును అందిస్తోంది. ఈ ఆఫర్‌లు ఆగస్టు వరకు చెల్లుబాటులో ఉంటాయి మరియు నిబంధనలు మరియు షరతులకు లోబడి ఉంటాయి.

వరమహాలక్ష్మి వ్రతం అనేది కుటుంబ శ్రేయస్సు, రక్షణ మరియు శ్రేయస్సును జరుపుకునే పండుగ, ఈ విలువలను ప్రతిబింబించే ఆభరణాలను కొనుగోలు చేయడానికి ఇది సరైన సందర్భం. మలబార్ గోల్డ్ & డైమండ్స్ వద్ద, ప్రతి వస్తువు సంప్రదాయం, నమ్మకం మరియు కాలాతీత అందాన్ని ప్రతిబింబిస్తుంది.

మలబార్ గోల్డ్ & డైమండ్స్ తన సంతకం 'మలబార్ ప్రామిసెస్' ద్వారా నమ్మకం, పారదర్శకత మరియు కస్టమర్ సంతృప్తి అనే ప్రధాన విలువలను నిలబెట్టుకుంటూనే ఉంది. ప్రతి ఆభరణం 100% HUID కంప్లైంట్, పూర్తి ప్రామాణికత మరియు ట్రేసబిలిటీని నిర్ధారిస్తుంది. ప్రతి ఆభరణం కఠినమైన 28పాయింట్ల నాణ్యత తనిఖీకి లోనవుతుంది మరియు ప్రతి కొనుగోలుకు ఒక సంవత్సరం ఉచిత బీమా మద్దతు ఉంటుంది.

ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని షోరూమ్‌లలో జీవితాంతం ఉచిత నిర్వహణ, అలాగే పాత బంగారం మరియు వజ్రాలకు 100% మార్పిడి విలువను కస్టమర్లకు మరింత హామీ ఇవ్వబడుతుంది. పారదర్శక ధర, వివరణాత్మక ఖర్చు విభజనతో పాటు, మలబార్ కస్టమర్ అనుభవంలో ఒక ప్రామాణిక భాగం.






# విశ్రమించేది లేదు: ఎమ్మెల్సీ కవిత

**నిరాహార దీక్ష వాల్ పోస్టర్ విడుదల**

**సిద్దిపేట పవర్**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు విశ్రమించేది లేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత స్పష్టం చేశారు. విద్యా, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు తన పోరాటం కొనసాగిస్తానని ఆమె ప్రకటించారు. బుధవారం తన నివాసంలో బీసీ రిజర్వేషన్ల సాధన కోసం ఇందిరా పార్క్ వద్ద నిర్వహించనున్న 72 గంటల నిరాహార దీక్ష వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# గోల్కొండ కోటలో స్వాతంత్ర్య వేడుకలు

- పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలి
- పండుగ స్ఫూర్తి ప్రతిబింబించాలి
- సీఎస్ రామకృష్ణారావు
- సీనియర్ అధికారులతో సమీక్ష

**సిద్ధిపేట పవర్ :** ఆగస్టు 15న గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు విస్తృత ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కే రామకృష్ణారావు ఆదేశించారు. బుధవారం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో సీనియర్ అధికారులతో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ఏర్పాట్లపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి అమరవీరుల స్మారక చిహ్నం వద్ద నివాళులర్పించిన అనంతరం చారిత్రాత్మక గోల్కొండ కోటలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొంటారని తెలిపారు. అందుకు కావాల్సిన ఏర్పాట్లపై అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ట్రాఫిక్‌కు ఎలాంటి అంతరాయం కలగకుండా రూట్ మ్యాప్‌ను సిద్ధం చేయాలని, ఈ కార్యక్రమానికి ప్రముఖులు హాజరవుతున్న సందర్భంగా తగిన భద్రత ఏర్పాట్లు, ట్రాఫిక్ నియంత్రణకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పండుగ స్ఫూర్తిని ప్రతిబింబించేలా తెలంగాణ శాసనసభ, హైకోర్టు, రాజ్ భవన్, సచివాలయం, తెలంగాణ తల్లి విగ్రహాలు వంటి ప్రముఖ ప్రభుత్వ భవనాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని రోడ్లు, భవనాల శాఖ అధికారులను ఆదేశించారు. గోల్కొండ కోటలో జరిగే అధికారిక వేడుకల్లో భాగంగా రాష్ట్ర వారసత్వం, దేశభక్తిని ప్రదర్శించే సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించాలని సాంస్కృతిక శాఖను ఆదేశించారు. అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అందుకు అవసరమైన అగ్నిమాపక భద్రతా సిబ్బంది, అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అగ్నిమాపక శాఖ అధికారులను ఆదేశించారు. విద్యుత్ అంతరాయం కలగకుండా నిరంతరం విద్యుత్ సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని, స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల గౌరవం, వైభవాన్ని కాపాడటానికి ప్రతి శాఖ సమన్వయంతో పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డీజీపీ జితేందర్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్, సమాచార శాఖ స్పెషల్ కమిషనర్ ప్రియాంక, హైదరాబాద్ కలెక్టర్ హరిచందన, ఇతర సీనియర్ అధికారులు పాల్గొన్నారు



# డిస్మిస్ అయిన పోలీసులను విధుల్లోకి తీసుకోవాలి

**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్**

**సిద్దిపేట పవర్:** డిస్మిస్ అయిన పోలీసులను ప్రభుత్వం తిరిగి విధుల్లోకి తీసుకోవాలని బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విజ్ఞప్తి చేశారు. తెలంగాణభవన్‌లో బుధవారం డిస్మిస్‌కు గురైన బాధిత ఉద్యోగుల కుటుంబాలతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. డిస్మిస్ కావడంతో పోలీసు ఉద్యోగుల బతుకులు, వారి కుటుంబాలు రోడ్లపైపడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. డిస్మిస్ అయిన వారిని తిరిగి ఉద్యోగాల్లోకి తీసుకోవాలని, క్రమశిక్షణ గల యూనిఫాం శాఖలో ఇలాంటివి జరగడం దురదృష్టకరమని, కానీ మానవతా దృక్పథంతో ఆలోచించాలని విజ్ఞప్తి చేశారు.



# వికలాంగుల చేయూత పింఛన్లు పెంచకుంటే పోరాటం తప్పదు

- ఆగస్టు 3న గజ్వేల్ సన్నాక సదస్సు ను జయప్రదం చేయండి
- ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగే మహేష్ మాదిగ
- ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గం ఇంచార్జి ఉబ్బని ఆంజనేయులు

**సిద్ధిపేట పవర్ గజ్వేల్ నియోజకవర్గం :** దివ్యాగుల ఆసరా పెన్షన్ దారుల హక్కులకై ఆగస్టు 3న గజ్వేల్ లో జరిగే సన్నాక సదస్సు ను జయప్రదం చేయాలనీ ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బుడిగ మహేష్, ఎమ్మార్పీఎస్ గజ్వేల్ నియోజకవర్గ ఇన్చార్జి ఉబ్బని ఆంజనేయులు మునిగడప, గొల్లపల్లి గ్రామాల్లో జరిగిన సన్నాక మిట్టింగ్ లో పిలుపునిచ్చారు. దివ్యంగులు వృద్ధులు వితంతువులు దివ్యాంగుల చేయూత ఫించన్ దారుల సన్నాక సదస్సు కు ముఖ్యఅతిథిగా దివ్యాంగుల ఆత్మబంధువుడు విహెచ్పిఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రావడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడుస్తున్నా గాని దివ్యాంగులకు మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రకారం 4016 పెన్షన్ ను 6016 వరకు, వృద్ధులకు, వితంతువులకు, బీడీ కార్మికులకు 2016 నుండి 4016 వరకు పెన్షన్ పెంచుతామని చెప్పి ఇంతవరకు పెంచకపోవడం చాలా బాధాకరం అని తెలిపారు. ఎన్నో దివ్యాంగుల కుటుంబాలు ఆసరా పెన్షన్ పైన బతుకుతున్నారని తెలిపారు. నేడు సకాలంలో పెన్షన్ పడక ఎంతో ఇబ్బంది పడుతూ వచ్చిన పెన్షన్ కూడా వారి హాస్పిటల్ ఖర్చులకు కూడా సరిపోవటం లేదని చెప్పారు. కొంతమంది దివ్యాంగులు ఒక పూట తింటూ మరో పూట పస్తులు ఉంటూ కాలం గడుపుతున్నారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి దివ్యాంగుల బాధలు కనిపించడం లేదా ? దివ్యాంగులు అంటే ఇంత చిన్న చూపా ? దివ్యాంగులు అంటే వివక్షత ఎందుకో తెలియడం లేదని అన్నారు. దివ్యాంగులకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పించడం లేదు. దివ్యాంగులు మహిళల కంటే అద్మానమా లేక దివ్యాంగుల్లాగా కనపడడం లేదా అని మండిపడ్డారు. దివ్యాంగులకు అంత్యోదయ కార్డ్స్ మంజూరు చేయడం లేదు. దివ్యాంగులకు కూడా రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వానికి విన్నవించారు. ఇలా చెప్పుకుంటూ పోతే వారి బాధలు ఎన్నో ఉన్నాయి. ఆగస్టు 13న చేపట్టబోయే ఛలో హైదరాబాద్ కార్యక్రమానికి జగదేవపూర్ మండలం నుండి దివ్యాంగులు, ఒంటరి మహిళలు, వృద్ధులు, బీడీ కార్మికులు పెద్ద ఎత్తున తరలి వచ్చి విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో దివ్యాంగులకు 10 శాతం ఇల్లు కేటాయించాలని డిమాండ్ చేశారు మునిగడప గ్రామ మీటింగు ఎమ్మార్పీఎస్ మండల కోశాధికారి గుడార బాబు, వి హెచ్ పి ఎస్ మండల ఉపాధ్యక్షులు బాలకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది.గొల్లపల్లి గ్రామ అధ్యక్షులు తెడ్డు ప్రకాష్ ఆధ్వర్యంలో జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పోసాన్ పల్లి రాజు, వి హెచ్పిఎస్ మండల అధ్యక్షులు భూమా దేవదానం తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ 42 వ వార్షికోత్సవ వేడుకలు

**సహస్ర సూర్య చంద్ర దర్శనం చేసుకున్న పెద్దలకు పాద పూజ గౌరవ సన్మానం**

**సిద్దిపేట పవర్ సిద్దిపేట బ్యూరో:** సిద్దిపేట ఆర్యవైశ్య భవనం కమిటీ ఆధ్వర్యములో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ 42 వ వార్షికోత్సవం సందర్భంగా ఆలయములో ఉదయం నుండి అమ్మవారికి అభిషేకము, సామూహిక కుంకుమ పూజలు, చండీ హోమము నిర్వహించి హాజరైన భక్తుల అన్నప్రసాదం అందజేసి తదుపరి 82 సంవత్సరాలు ఆ పైన ఉన్న వయస్సు వాళ్లకు సహస్ర సూర్య చంద్రుల దర్శనం అనగా 1000 పౌర్ణమిలు 1000 అమావాస్యలు చూసిన వారు అని అర్థం అలాంటి మహానుభావులకు పాద పూజ గౌరవ సన్మానము శాస్త్రోపేతముగా అర్చకుల మంత్రాలతో వారి కుటుంబ సభ్యుల సమక్షంలో నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా ఆర్యవైశ్య భవనం అధ్యక్షులు అయిత బాలరాజేశం, ప్రధాన కార్యదర్శి పోశెట్టి శ్రీకాంత్, కోశాధికారి గంప కృష్ణమూర్తి గార్లు మాట్లాడుతూ శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆలయ 42 వ వార్షికోత్సవ వేడుకలు నిర్వహిస్తూ అందులో భాగముగా సహస్ర సూర్య చంద్ర దర్శన భాగ్యం కలుగజేసుకున్న పెద్దలకు ఈ సంవత్సరం సుమారుగా 50 మందికి ప్రత్యేకముగా పాద పూజలు చేసి వారికి గౌరవ సన్మానాలు చేయడం మాకు మరియు వారి కుటుంబ సభ్యులకు ఎంతో తృప్తి కలిగించింది అని ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం మొదటి సారి అని ఈ కార్యక్రమం ద్వార సన్మాన గ్రహీతలకు ఆనందభాష్పాలు వెదజల్లాయి అని వారి ఆనందంలో పాలు పంచుకొనే భాగ్యం మా కమిటీ కి దక్కినందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తున్నాము అని వారు అందరూ కూడా వారి జీవితం చివరి క్షణం వరకు ఆరోగ్యవంతమైన జీవనం సాగిస్తూ ఆనందముగా ఉండాలని అని కోరుకుంటూ వారికి వారి కుటుంబ సభ్యులకు ఈ అవకాశం కలుగజేసినందుకు మరియు కార్యక్రమ నిర్వహణకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ నాయకులు గంప శ్రీనివాస్, అయిత రత్నాకర్ సిద్దిపేట రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కొమరవెల్లి చంద్రశేఖర్ సిద్దిపేట జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారి డాక్టర్ మాంకాల నవీన్ కుమార్ ఆర్యవైశ్య భవనం కమిటీ ఉపాధ్యక్షులు చింత రాజేంద్రప్రసాద్ కొత్తూరు అశోక్ సహాయ కార్యదర్శులు చకిలము రవి జూలూరి శ్రీనివాస్ పి ఆర్ ఓ లు పోకల రాజేశం గౌరిశెట్టి దామోదర్ ఇతర కమిటీ సభ్యులు మరియు పలువురు ఆర్యవైశ్య ప్రముఖులు చిగుళ్ళపల్లి విష్ణుమూర్తి గోపీశెట్టి శరభయ్య పుల్లూరు శశాంక్ రాజూరి చంద్రశేఖర్ పెద్ది శ్రీనివాస్ చీకోటి మల్లికార్జున మర్యాల వీరేశం గట్టు విఠల్ రాజేశం జూలూరు జగదీష్ కాచం వీరేశ్ పోశెట్టి చక్రధర్ వేణు శ్రవణ్ అధిక సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.